


EVENING EDITION
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
4PM
www.suryaa.com
ఆదివారం
11-01-2026
పేజీలు: 02




## సంక్రాంతి బరిలో కార్తీ

కోలీవుడ్ నటుడు కార్తీ, దర్శకుడు నలన్ కుమారస్వామి కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'వా వాతియార్'. గత కొంతకాలంగా విడుదల వాయిదా పడుతూ వస్తున్న ఈ చిత్రం, ఎట్టకేలకు సంక్రాంతి కానుకగా జనవరి 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్నట్లు మేకర్స్ ప్రకటించారు. నిజానికి ఈ సినిమా గత ఏడాది డిసెంబర్ 12న విడుదల కావాల్సి ఉంది. అయితే నిర్మాత జ్ఞానవేల్ రాజాకు సంబంధించిన పాత బాకీల విషయంలో తలెత్తిన న్యాయపరమైన చిక్కులు ఆర్థిక సమస్యల వల్ల సినిమా విడుదల నిలిచిపోయింది. తాజాగా ఆ సమస్యలన్నీ పరిష్కారం కావడంతో 'స్టూడియో గ్రీన్' సంస్థ పండగ రేసులోకి ఈ చిత్రాన్ని తీసుకొచ్చింది. తమిళంలో 'వా వాతియార్' పేరుతో వస్తున్న ఈ చిత్రం, తెలుగులో 'అన్నగారు వస్తారు' అనే టైటిల్‌తో విడుదల కానుంది. అయితే, ప్రస్తుతం సంక్రాంతికి తెలుగులో పెద్ద సినిమాలు ఉండటంతో, తెలుగు వెర్షన్ విడుదల తేదీపై స్పష్టత రావాల్సి ఉంది. బహుశా తమిళంతో పాటే లేదా కొన్ని రోజుల గ్యాప్‌తో తెలుగులో విడుదలయ్యే అవకాశం ఉంది. కార్తీ సరసన కృతి శెట్టి కథానాయికగా నటిస్తుండగా.. సత్యరాజ్, రాజ్‌కిరణ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. సంతోష్ నారాయణన్ ఈ చిత్రానికి అదిరిపోయే సంగీతాన్ని అందించారు. ఇది ఒక మాస్ యాక్షన్ కామెడీ ఎంటర్టైనర్. ఇందులో కార్తీ పాత్ర చాలా విభిన్నంగా ఉండబోతోందని ట్రైలర్ ద్వారా అర్థమవుతోంది.



## నీట్ యూజీ కొత్త సిలబస్ సబ్జెక్టుల వారీగా విడుదల

నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ అండర్ గ్రాడ్యుయేట్ 2026 పై నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ కీలక ప్రకటన వెలువరించింది. నీట్ యూజీ 2026 సిలబస్‌ను జనవరి 10న విడుదల చేసింది. గతంలోనే నేషనల్ మెడికల్ కమిషన్ అండర్ గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ బోర్డ్ ద్వారా సిలబస్‌ను నోటిఫై చేసింది. అయితే ఈ ఏడాదికి నీట్ పరీక్షల కోసం ప్రిపేర్ అవుతున్న అభ్యర్థుల ప్రయోజనం ఎన్టీయే అధికారిక వెబ్‌సైట్‌లో పూర్తి సిలబస్‌ను అందుబాటులో ఉంచింది. కాగా అనేది దేశ వ్యాప్తంగా ఉన్న మెడికల్ కాలేజీల్లో MBBS, BDS ఇతర అనుబంధ ప్రోగ్రామ్‌లతో సహా అండర్ గ్రాడ్యుయేట్ వైద్య కోర్సులలో ప్రవేశానికి నిర్వహించే ఏకైక జాతీయ స్థాయి ప్రవేశ పరీక్ష. NEET UG 2026 రాయాలనుకునే అభ్యర్థులు NEET UG 2026కి సంబంధించిన మరిన్ని అప్‌డేట్‌లు, వివరణాత్మక సూచనలు, నోటీసుల కోసం అధికారిక NTA వెబ్‌సైట్‌ను nta.ac.in లేదా NEET UG పోర్టల్ neet.nta.nic.in ని క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని సూచించారు.





## సోమ్‌నాథ్‌లో ప్రధాని మోదీ శౌర్య యాత్ర..

# భారీగా తరలివచ్చిన జనం

గుజరాత్‌లోని సోమ్‌నాథ్‌లో ప్రధాని నరేంద్రమోదీ 'శౌర్య యాత్ర' శోభాయమానంగా కొనసాగుతోంది. 'సోమ్‌నాథ్ స్వాభిమాన్ పర్వ్' ఉత్సవంలో భాగంగా ఈ యాత్రను నిర్వహిస్తున్నారు. ప్రధానితోపాటు గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ కూడా యాత్రలో పాల్గొన్నారు. సోమ్‌నాథ్‌పై దాడి జరిగి ఈ ఏడాదికి వెయ్యేళ్లు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని.. నాటి పరాక్రమానికి, త్యాగాలకు ప్రతీకగా ఈ యాత్రను నిర్వహిస్తున్నారు. శౌర్య యాత్ర అనంతరం ప్రధాని ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొననున్నారు. అనంతరం సోమ్‌నాథ్ స్వాభిమాన్ పర్వ్ ఉత్సవానికి హాజరుకానున్నారు. మూడు రోజుల గుజరాత్ పర్యటన నిమిత్తం ప్రధాని మోదీ శనివారం సోమ్‌నాథ్‌కు చేరుకున్నారు. సోమ్‌నాథ్‌కు చేరుకున్న ప్రధానికి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ ఘన స్వాగతం పలికారు. అనంతరం అక్కడ జరిగిన 'ఓంకార్ మంత్ర' అనే సామూహిక ఆలపన కార్యక్రమంలో పాల్గొన్నారు. సోమ్‌నాథ్ స్వాభిమాన్ పర్వ్‌లో భాగంగా ప్రధాని మోదీ నిర్వహిస్తున్న శౌర్య యాత్రలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

**సోమ్‌నాథ్‌లో ముగిసిన శౌర్యయాత్ర.. ప్రత్యేక పూజలో ప్రధాని మోదీ**

ఆ తర్వాత అక్కడ జరిగిన 'ఓంకార్ మంత్ర' అనే సామూహిక ఆలపన కార్యక్రమంలో ప్రధాని పాల్గొన్నారు. కాగా సోమ్‌నాథ్ ఆలయంపై 1026వ సంవత్సరంలో దాడి జరిగింది. ఆ దాడి నుంచి తట్టుకుని వెయ్యేళ్లుగా సోమ్‌నాథ్ ఆలయం భక్తుల పూజలు అందుకుంటోంది. ఆలయంపై దాడి జరిగి వెయ్యేళ్లు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని ఇప్పుడు సోమ్‌నాథ్ స్వాభిమాన్ పర్వ్ ఉత్సవాలను నిర్వహిస్తున్నారు.



# జనవరి 15న జన నాయగన్

దళపతి విజయ్ అభిమానుల ఆశలకు ఇటీవల చిన్న బ్రేక్ పడింది. భారీ అంచనాల మధ్య పొంగల్ బరిలోకి రావాల్సిన 'జన నాయగన్' సినిమా అనూహ్యంగా వాయిదా పడటంతో తమిళ సినీ వర్గాల్లో చర్చ మొదలైంది. విజయ్ కెరీర్‌లో చివరి చిత్రంగా ప్రచారం పొందుతున్న ఈ సినిమా విడుదలకు సెన్సార్ అనుమతులు అడ్డంకిగా మారాయి. న్యాయపరమైన ఊరట లభించినప్పటికీ, సెంట్రల్ సెన్సార్ బోర్డు నుంచి తుది క్లియరెన్స్ రాకపోవడంతో మేకర్స్ రిలీజ్‌ను నిలిపివేయాల్సి వచ్చింది. ఈ పరిణామం కేవలం సినిమా విషయానికే పరిమితం కాకుండా రాజకీయంగా కూడా చర్చకు దారి తీసింది. తమిళ సినీ పరిశ్రమ మొత్తం విజయ్‌కు మద్దతుగా నిలవగా, అధికార పార్టీ డీఎంకే కూడా సెన్సార్ విధానంపై అసంతృప్తి వ్యక్తం చేసింది. దీంతో 'జన నాయగన్' వాయిదా అంశం రాష్ట్రవ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది. ముఖ్యంగా తమ అభిమాన హీరోను పొంగల్ పండుగకు పెద్ద తెరపై చూడాలని ఆశపడ్డ ఫ్యాన్స్ తీవ్ర నిరాశకు గురయ్యారు. ఇలాంటి పరిస్థితుల్లో విజయ్ అభిమానులకు ఓ ఊరట కలిగించే వార్తను నిర్మాత కలైపులి ఎస్.థాను ప్రకటించారు. విజయ్ కెరీర్‌లో కీలకమైన మైలురాయిగా నిలిచిన 2016 యాక్షన్ ఎంటర్‌టైనర్ 'తేరి' మళ్లీ థియేటర్లలో సందడి చేయనుంది. అట్లీ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం విడుదలై దశాబ్దం పూర్తవుతున్న సందర్భంగా, జనవరి 15న తమిళనాడులో గ్రాండ్ రీ-రిలీజ్ చేయనున్నట్లు థాను వెల్లడించారు. ఈ ప్రకటనతో ఫ్యాన్స్‌లో మళ్లీ ఉత్సాహం నెలకొంది. 'జన నాయగన్' నిరాశ మధ్యలో 'తేరి' రీ-రిలీజ్ ఒక పండుగ వాతావరణాన్ని తీసుకొస్తుందని అభిమానులు భావిస్తున్నారు. విజయ్ పోలీస్ పాత్ర, ఎమోషనల్ సీన్స్, యాక్షన్ సీక్వెన్సులు మరోసారి భారీ తెరపై చూడటం తమకు ప్రత్యేక అనుభూతిగా మారుతుందని సోషల్ మీడియాలో స్పందనలు వెల్లువెత్తుతున్నాయి.



ఇప్పటికే ఫస్ట్ డే ఫస్ట్ షోలను సెలబ్రేట్ చేసేందుకు ఫ్యాన్స్ ప్లాన్‌లు మొదలుపెట్టారు.



## సికింద్రాబాద్ కోసం అవసరమైతే ఆమరణ దీక్ష చేస్తాం

సైబరాబాద్, శంషాబాద్ అనేవి ఒకప్పుడు చిన్న గ్రామాలు అని తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. కాలక్రమంలో అవి విస్తరించబడ్డాయని పేర్కొన్నారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి జరిగిందా అని తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రశ్నించారు. ఈ రెండేళ్ల పాలనలో ఒక్క ప్రాజెక్టు అయినా కట్టారా అని నిలదీశారు. నిజాం కాలం నుంచి హైదరాబాద్ అభివృద్ధి సాధిస్తూ వస్తుందని తెలిపారు. కేసీఆర్ పాలనలో హైదరాబాద్ గ్లోబల్ సిటీగా మారిందని పేర్కొన్నారు. హైదరాబాద్ అభివృద్ధి మన కళ్ల ముందే జరిగిందని చెప్పారు. కానీ రెండేళ్లలో హైదరాబాద్ సర్వనాశనమైందని ఆవేదన వ్యక్తం చేశారు. సికింద్రాబాద్‌లోని బాలం రాయిలీ ప్యాలెస్‌లో లష్కర్ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన సమావేశంలో తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేర్లు మారుస్తానని రేవంత్ రెడ్డి కంకణం కట్టుకున్నారని తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. 150 డివిజన్లను 300 డివిజన్లు చేస్తానని అంటున్నారని మండిపడ్డారు. ప్రజలను, ప్రతినిధులను కలిసి దీనిపై చర్చించే అవసరం లేదా అని ఆయన ప్రశ్నించారు. ఈ రాష్ట్రం నీ ఇష్టారాజ్యమా అని నిలదీశారు. కాంగ్రెస్ సర్కార్‌పై చట్టపరంగా కొట్లాడుదామని పిలుపునిచ్చారు.

## బిగ్ బాస్ బ్యూటీ సంచలన కామెంట్స్

తెలుగు ప్రేక్షకులకు 'శ్రీ సత్య' గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. విజయవాడ అమ్మాయిగా మిస్ విజయవాడ టైటిల్ గెలిచి, మిస్ ఆంధ్రా పోటీల్లో మెరిసి ఆ తర్వాత టెలివిజన్ రంగంలోకి అడుగుపెట్టిన ఆమె ప్రయాణం చాలామందికి ఇన్‌స్పిరేషన్‌గా నిలుస్తోంది. స్వభావానికి పూర్తిగా ఇంట్రోవర్ట్ అయినప్పటికీ ఈ రంగాన్ని ఎందుకు ఎంచుకున్నాననే విషయాన్ని తాజాగా ఆర్జే కాజల్‌తో జరిగిన ఓ పాడ్‌కాస్ట్‌లో ఓపెన్‌గా వెల్లడించింది. తన కెరీర్ ఆరంభానికి ప్రధాన కారణం తన ఫేవరెట్ హీరో రామ్ పోతినేనినే అని సత్య చెప్పింది. "రామ్ గారు 17 ఏళ్లకే ఇండస్ట్రీలోకి వచ్చారు. అది చూసి నేను కూడా ఇంటర్ తర్వాత చదువు ఆపేసి సినిమాల్లోకి వెళ్తానని ఇంట్లో చెప్పాను. ఆ సమయంలో అమ్మ చాలా కోపపడింది, నాతో మాట్లాడడం కూడా మానేసింది. కానీ నాన్న మాత్రం నన్ను ఎంకరేజ్ చేశారు" అంటూ తన మనసులోని మాటలను పంచుకుంది.



## ఓటీటీ ఎంట్రీకి రెడీ అంటున్న పూజా హెగ్డే

ఒకప్పుడు టాలీవుడ్ లో మంచి డిమాండ్ ఇప్పుడు కోలీవుడ్ లో మంచి డిమాండ్ ఏర్పర్చుకున్న టాప్ స్టార్ హీరోయిన్స్ లో ఒకామెనే పూజా హెగ్డే. ఒకపక్క హీరోయిన్ గా సినిమాలు ఇంకోపక్క ఐటెం భామగా కూడా పలు సినిమాలు చేస్తూ మళ్ళీ బిజీగా మారిన ఆమె రీసెంట్ గానే "కూలీ" సినిమాలో సెన్సేషనల్ హిట్ సాంగ్ లో కనిపించింది. ఇక ఇదిలా ఉండగా పూజా హెగ్డేపై ఓ ఇంట్రెస్టింగ్ రూమర్ వినిపిస్తుంది. దీని ప్రకారం పూజా హెగ్డే తన ఓటిటి ఎంట్రీ ఇచ్చేందుకు రెడీ అయ్యినట్టు తెలుస్తుంది. పాపుల దిగ్గజ ఓటిటి సంస్థ నెట్ ఫ్లిక్స్ లో ఆమె ఓ క్రేజీ వెబ్ సిరీస్ కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టుగా ఇప్పుడు టాక్. మరి ఇందులో ఎంతవరకు నిజం ఉంది అనేది మరిన్ని డీటెయిల్స్ రావాల్సి ఉన్నాయి. ఇక హీరోయిన్ గా ప్రస్తుతం ఆమె జన నాయకుడు, కాంచన 4 తదితర సాలిడ్ ప్రాజెక్ట్ లలో ఆమె నటిస్తుంది.




## ముంబై శుభారంభం

మహిళల ప్రీమియర్ లీగ్(డబ్ల్యూపీఎల్)లో డిఫెండింగ్ చాంపియన్ ముం బై ఇండియన్స్ అదిరిపోయే బోణీ కొట్టింది. శనివారం జరిగిన డబుల్ హెడర్ రెండో మ్యాచ్‌లో ముంబై 50 పరుగుల తేడాతో ఢిల్లీ క్యాపిటల్స్‌పై ఘన విజయం సాధించింది. ముంబై నిర్దేశించిన 196 పరుగుల లక్ష్యఛేదనలో ఢిల్లీ 19 ఓవర్లలో 145 పరుగులకు ఆలౌటైంది. నికోలా కారె(3/37), అమెలియా కెర్(3/24) ధాటికి ఢిల్లీ బ్యాటర్లు నిలదొక్కుకోలేకపోయారు. చినెల్లీ హెన్రీ(56) మినహా ఎవరూ రాణించలేకపోయారు. తొలుత కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్(74 నాటౌట్), సీవ ర్ బ్రంట్(70) అర్ధసెంచరీలతో ముం బై 20 ఓవర్లలో 195/4 స్కోరు చేసింది. కెప్టెన్ కౌర్ 8 ఫోర్లు, 3 సిక్స్‌లతో అదరగొట్టింది. నందనిశర్మ (2/26) రెండు వికెట్లు తీసింది.

# యూపీపై థ్రిల్లింగ్ విక్టరీ



తొలిరోజు లో స్కోరింగ్ మ్యాచ్‌తో ఆరంభమైన మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) నాలుగో సీజన్‌లో రెండో రోజు పరుగుల వరద పారింది. గత మూడు సీజన్లలో తొలి మ్యాచ్‌ను ఓటమితో ప్రారంభించిన గుజరాత్ జెయింట్స్.. 2026లో మాత్రం గెలుపుతో బోణీ కొట్టింది. నవీ ముంబైలోని డీవై పాటిల్ వేదికగా యూపీ వారియర్స్‌తో చివరి బంతి దాకా ఉత్కంఠగా సాగిన హై స్కోరింగ్ థ్రిల్లర్‌లో గుజరాత్ జట్టు 10 పరుగుల తేడాతో ప్రత్యర్థిని చిత్తుచేసింది. తొలుత సారథి ఆష్లే గార్డ్‌నర్ (41 బంతుల్లో 65, 6 ఫోర్లు, 3 సిక్స్‌లు), అనుష్క శర్మ (30 బంతుల్లో 44, 7 ఫోర్లు) మెరుపులకు తోడు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' జార్జియా వర్హెమ్ (10 బంతుల్లో 27 నాటౌట్, 1 ఫోర్, 3 సిక్స్‌లు) దూకుడుతో 20 ఓవర్లకు ఆ జట్టు 207/4 పరుగుల భారీ స్కోరు సాధించింది. అనంతరం ఛేదనలో యూపీ గెలుపు కోసం తుదికంటా పోరాడినా ఆ జట్టు నిర్ణీత ఓవర్లలో 197/8 వద్దే ఆగిపోయింది. ఫొబె లిచ్‌ఫీల్డ్ (40 బంతుల్లో 78, 8 ఫోర్లు, 5 సిక్స్‌లు) యూపీని గెలిపించేందుకు శాయశక్తులా పోరాడినా ఆమెకు అండగా నిలిచేవారు కరువవడంతో ఆ జట్టుకు ఓటమి తప్పలేదు. బ్యాట్‌తో రాణించిన వర్హెమ్.. బంతి (2/30)తోనూ యూపీని దెబ్బకొట్టింది. రికార్డు ఛేదనలో యూపీ 3 రన్స్‌కే కిరణ్ నవ్‌గిరె (1) వికెట్ కోల్పోయినా కెప్టెన్ లానింగ్ (30), లిచ్‌ఫీల్డ్ దూకుడుగా ఆడారు. ఆసీస్ సంచలనం లిచ్‌ఫీల్డ్ బౌండరీలు, సిక్సర్లతో విరుచుకుపడటంతో యూపీ 8 ఓవర్లకు 68 పరుగులతో పటిష్ఠంగానే ఉంది. కానీ 9వ ఓవర్లో వర్హెమ్.. 3 బంతుల వ్యవధిలో లానింగ్, హర్లీన్‌ను ఔట్ చేసి యూపీకి షాకిచ్చింది. రెండో స్పెల్‌లో రేణుకా.. దీప్తి (1)ని పెవిలియన్‌కు పంపడంతో యూపీ కష్టాలు రెట్టింపయ్యాయి. కానీ శ్వేత సెహ్రావత్ (25)తో కలిసి 39 బంతుల్లోనే 69 రన్స్ జోడించిన లిచ్‌ఫీల్డ్ వారియర్స్‌లో గెలుపు ఆశలు నింపింది. 24 బంతుల్లోనే అర్ధ సెంచరీ చేసిన ఆమె.. ఆ తర్వాత మరింత రెచ్చిపోయి ఆడింది. గెలుపు దిశగా సాగుతున్న యూపీకి రాజేశ్వరి గైక్వాడ్.. 15వ ఓవర్లో శ్వేతను ఔట్ చేసి షాకిచ్చింది. ఆ తర్వాతి ఓవర్లోనే డివైన్.. లిచ్‌ఫీల్డ్‌నూ వికెట్ల ముందు బలిగొంది. ఆఖర్లో ఆశా శోభ (10 బంతుల్లో 27★, 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) దూకుడుగా ఆడినా ఆ జట్టును గెలిపించలేకపోయింది. మొదట బ్యాటింగ్ చేసిన గుజరాత్ ఇన్నింగ్స్‌ను 4 ఓవర్లలో 40/0తో ధాటిగానే ఆరంభించింది. కానీ ఎకిల్‌స్టాన్.. మూనీ (13) ఔట్ చేసి యూపీకి తొలి బ్రేక్ ఇచ్చింది. తర్వాతి ఓవర్లోనే శిఖా.. డివైన్‌ను వెనక్కి పంపినా అనుష్క, గార్డ్‌నర్ దూకుడుగా ఆడారు. అనుష్క బౌండరీలతో చెలరేగగా క్రీజులో కుదురుకున్నాక గార్డ్‌నర్ బ్యాట్‌కు పనిచెప్పింది. క్రాంతి 13వ ఓవర్లో 3 బౌండరీలు బాదిన ఆమె శోభన ఓవర్లో 6,6 తో రెచ్చిపోయింది. ఎకిల్‌స్టాన్ ఓవర్లో 6,4తో 30 బంతుల్లోనే ఫిఫ్టీ పూర్తిచేసింది. 3వ వికెట్‌కు శతాధిక పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పిన ఈ జోడీని 17వ ఓవర్లో డాటిన్ విడదీసింది. వేగంగా ఆడే క్రమంలో గార్డ్‌నర్ కూడా నిష్క్రమించినా ఆఖర్లో వర్హెమ్ మెరుపులతో గుజరాత్ 200 పరుగుల మార్కును దాటింది.



## అమెరికాలో కాల్పుల కలకలం.. ఆరుగురి మృతి

అమెరికాలోని ఈస్టర్న్ మిసిసిపీలో శుక్రవారం రాత్రి జరిగిన వరుస కాల్పుల ఘటనల్లో ఆరుగురు మృతి చెందారు. నిందితుడు ప్రస్తుతం పోలీసుల కస్టడీలో ఉన్నాడు. అలబామా సరిహద్దుకు సమీపంలోని వెస్ట్ పాయింట్ పట్టణంలో ఈ దాడులు జరిగాయి. మొత్తం మూడు చోట్ల నిందితుడు కాల్పులు జరిపినట్లు స్థానిక వార్తా సంస్థలు పేర్కొన్నాయి. "హింస కారణంగా పలువురు అమాయకులు ప్రాణాలు కోల్పోయారు" అని పోలీసులు తెలిపారు. ప్రస్తుతం నిందితుడు పోలీసుల కస్టడీలో ఉన్నాడని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. దాదాపు 20 వేల జనాభా కలిగిన క్లే కౌంటీలో ఈ దారుణం చోటుచేసుకుంది. గతేడాది అక్టోబర్‌లో కూడా మిసిసిపీలో ఇలాంటి కాల్పుల ఘటనలు జరిగాయి. అప్పట్లో లేల్యాండ్ నగరంలో జరిగిన దాడిలో ఆరుగురు మరణించగా, 12 మంది గాయపడ్డారు. తాజా ఘటనకు సంబంధించిన మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## తెలంగాణను వణికిస్తున్న చలి


తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు భారీగా పడిపోవడంతో చలి తీవ్రత పెరిగింది. పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు చేరడంతో ప్రజలు గజగజ వణికిపోతున్నారు. రానున్న మూడు రోజుల పాటు కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. శుక్రవారం రాత్రి నుంచి శనివారం ఉదయం వరకు నమోదైన వివరాల ప్రకారం ఆదిలాబాద్ జిల్లా భీంపూర్‌లో అత్యల్పంగా 7 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత రికార్డయింది. సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో 7.9 డిగ్రీలుగా నమోదైంది. రాష్ట్రంలోని 12 జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల కంటే తక్కువగా ఉండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. తూర్పు, ఆగ్నేయ దిశల నుంచి తక్కువ ఎత్తులో వీస్తున్న గాలుల ప్రభావంతోనే రాష్ట్రంలో చలి తీవ్రత పెరిగిందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. దీని కారణంగా రాబోయే రోజుల్లో



కనిష్ఠ ఉష్ణోగ్రతలు 11 నుంచి 15 డిగ్రీల మధ్య కొనసాగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రజలు, ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.


## కాజల్ హాట్ స్టిల్స్

చాలా మంది హీరోయిన్ గా అవకాశాలు అందుకోవడానికి ఎంతో ప్రయత్నిస్తూ ఉంటారు. ప్రస్తుతం పాన్ ఇండియా సినిమాల హవా నడుస్తుండటంతో బడా సినిమాల్లో ఛాన్స్ లు వస్తే ఎగిరి గంతేస్తారు.. కానీ కొంతమంది హీరోయిన్స్ అందం కారణంగా కొన్నిసార్లు అవకాశాలు మిస్ అవుతూ ఉంటారు. అందంగా లేరు అని కొంతమందికి క్రేజీ ఆఫర్స్ మిస్ అయిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఆకర్షణీయంగా లేరు అని , బొద్దుగా ఉన్నారని సినిమా ఆఫర్స్ మిస్ అయిన ముద్దుగుమ్మలు చాలా మందే ఉన్నారు. అయితే ఇప్పుడు ఓ స్టార్ హీరోయిన్ కు విచిత్రమైన సమస్య ఎదురైందని తెలుస్తుంది. ఆమె అందమే ఆమెకు బడా సినిమా ఆఫర్ మిస్ అయ్యేలా చేసిందని టాక్ వినిపిస్తుంది. టాలీవుడ్ చందమామగా పేరు తెచ్చుకుంది కాజల్ అగర్వాల్. తెలుగులో తక్కువ సమయంలో స్టార్ హీరోయిన్ గ ఎదిగిన వారిలో కాజల్ అగర్వాల్ ఒకరు. ఈ అమ్మడు లక్ష్మీ కళ్యాణం సినిమాతో టాలీవుడ్ కు వచ్చిన ఈ చిన్నది ఆతర్వాత వరుస సినిమాలతో స్టార్ గా మారింది. బ్యాక్ టు బ్యాక్ బడా హీరోల సినిమాల్లో అవకాశాలు అందుకుంది.



## విడాకులపై తొలిసారి పెదవి విప్పిన మేరీ కోమ్

ఆరుసార్లు ప్రపంచ ఛాంపియన్, ఒలింపిక్ పతక విజేత మేరీ కోమ్ తన జీవితంలోని 'చీకటి రోజుల'పై మౌనం వీడారు. తన వ్యక్తిగత జీవితంపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఆపాలని కోరుతూ, తన విడాకులు, ఆర్థిక కష్టాల వెనుక ఉన్న అసలు కారణాలను బయటపెట్టారు. తన భర్త ఓన్లర్ నుంచి 2025లో అధికారికంగా విడాకులు తీసుకున్నట్లు మేరీకోమ్ తెలిపారు. "నేను రింగులో పోటీ పడుతున్నంత కాలం ఆర్థిక విషయాల గురించి పట్టించుకోలేదు. కానీ 2022లో గాయపడి మంచాన పడినప్పుడు, నేను నమ్మిన వ్యక్తి నన్ను మోసం చేస్తున్నాడని తెలిసింది" అని ఆవేదన వ్యక్తం చేశారు. తన అనుమతి లేకుండా ఆస్తులను తన పేరిట మార్చుకోవడం, తన సంతకాన్ని వాడి అప్పులు చేయడం వంటి పనుల వల్ల తాను దివాలా తీసే స్థితికి చేరుకున్నానని ఆమె పేర్కొన్నారు. సోషల్ మీడియాలో తన క్యారెక్టర్‌పై జరుగుతున్న దాడుల గురించి మాట్లాడుతూ.. "నన్ను దురాశపరురాలిగా పిలుస్తున్నారు. కానీ నేను అనుభవించిన నరకం ఎవరికీ తెలియదు. కేవలం మా ఇద్దరి మధ్య జరిగిన విషయాలను తప్పుగా లీక్ చేసి నన్ను విలన్‌గా చిత్రీకరిస్తున్నారు" అని మేరీకోమ్ వాపోయారు. అయితే ఈ ఆరోపణలను ఆమె మాజీ భర్త ఓన్లర్



తోసిపుచ్చారు. ప్రస్తుతం ఫరీదాబాద్‌లో ఉంటున్న మేరీ కోమ్, నలుగురు పిల్లల బాధ్యత తనపైనే ఉందని చెప్పారు. తన తల్లిదండ్రులు కూడా తనపైనే ఆధారపడి ఉన్నారని, అందుకే బాధపడుతూ కూర్చునే సమయం తనకు లేదని అన్నారు. ప్రస్తుతం ఎండార్స్‌మెంట్లు, కమర్షియల్ ఈవెంట్ల ద్వారా తన ఆర్థిక పరిస్థితిని తిరిగి నిర్మించుకుంటున్నట్లు ఆమె తెలిపారు. "నా జీవితం ఒక సుదీర్ఘమైన బాక్సింగ్ మ్యాచ్ లాంటిది.. పోరాడుతూనే ఉంటాను" అని మేరీ కోమ్ ధీమా వ్యక్తం చేశారు.

## సంక్రాంతి ఎఫెక్ట్.. మేడారానికి పోటెత్తిన భక్తులు

మేడారం సమ్మక్క, సారలమ్మ మహా జాతరకు భక్తులు పోటెత్తారు. వరుస సంక్రాంతి సెలవులు రావడంతో మేడారానికి భక్తులు పెద్ద ఎత్తున తరలి వెళ్తున్నారు. అమ్మ వార్లకు ముందుస్తు మొక్కులు చెల్లించుకుంటున్నారు. మేడారానికి చేరుకున్న భక్తులు జంపన్న వాగులో ఇరువైపులా పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. అనంతరం సమ్మక్క-సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజుల గద్దె వద్దకు చేరుకుని పసుపు, కుంకుమ, ఎత్తుబెల్లం సమర్పించి మొక్కులు చెల్లించుకుంటున్నారు. దీంతో సమ్మక్క దేవత గద్దె వద్ద భక్త జన సందోహం నెలకొన్నది. భారీగా భక్తులు తరలి వస్తుండటంతో పస్రా- మేడారం వద్ద వాహనాల రద్దీ నెలకొంది. పోలీసులు ట్రాఫిక్‌ను క్లియర్ చేసే పనిలో నిమగ్నయ్యారు. కాగా, ఆదివారం డిప్యూటీ సీఎం



భట్టి విక్రమార్క, తెలంగాణ మంత్రులు మేడారాన్ని సందర్శించి మొక్కులు చెల్లించుకోనున్నారు. అనంతరం జాతర అభివృద్ధి పనులపై సమీక్షనుంచనున్నారు.

## యూపీఎస్సీ పరీక్షలకు కొత్త నిబంధన..
## ఇకపై ఫేస్ అథెంటికేషన్


యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) తమ పరీక్షల నిర్వహణలో కీలక మార్పుకు శ్రీకారం చుట్టింది. పరీక్షల్లో పారదర్శకతను పెంచి, అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు ఇకపై యూపీఎస్సీ నిర్వహించే అన్ని ప్రవేశ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఫేస్ అథెంటికేషన్ (ముఖ గుర్తింపు) తప్పనిసరి చేస్తూ నిర్ణయం తీసుకుంది. "యూపీఎస్సీ పరీక్షలకు హాజరయ్యే ప్రతీ అభ్యర్థికి పరీక్షా కేంద్రంలో ఫేస్ అథెంటికేషన్ నిర్వహిస్తాం" అని అధికారిక ప్రకటనలో స్పష్టం చేసింది. పీటీఐ వార్తా సంస్థ కథనం ప్రకారం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత ఫేషియల్ అథెంటికేషన్ టెక్నాలజీని యూపీఎస్సీ ఇప్పటికే ప్రయోగాత్మకంగా పరీక్షించింది. 2025 సెప్టెంబర్ 14న జరిగిన ఎన్‌డీఏ (నేషనల్ డిఫెన్స్ అకాడమీ), ఎన్ఏ (నావల్ అకాడమీ) II, సీడీఎస్ (కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్) II పరీక్షల్లో ఈ పైలట్ ప్రోగ్రాంను విజయవంతంగా నిర్వహించింది. గురుగ్రామ్‌లోని ఎంపిక చేసిన కేంద్రాల్లో



అభ్యర్థుల ముఖాలను డిజిటల్‌గా స్కాన్ చేసి, వారి దరఖాస్తు ఫారాల్లోని ఫొటోలతో సరిపోల్చారు. ఈ కొత్త విధానంపై యూపీఎస్సీ ఛైర్మన్ అజయ్ కుమార్ మాట్లాడుతూ, దీనివల్ల ఒక్కో అభ్యర్థి వెరిఫికేషన్ సమయం సగటున 8 నుంచి 10 సెకన్లకు తగ్గిందని తెలిపారు. ఇది సమయం ఆదా చేయడంతో పాటు పరీక్షలకు అదనపు భద్రతను అందిస్తుందని వివరించారు. దేశంలో ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ వంటి ఉన్నత స్థాయి ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ సహా పలు నియామక పరీక్షలను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే.

## పంతంగి టోల్ పాజా వద్ద వాహనాల రద్దీ

సంక్రాంతి పండుగ నేపథ్యంలో పట్టణవాసులందరూ పల్లెబాట పట్టారు. దీంతో హైదరాబాద్ నగరం నుంచి విజయవాడ, కర్నూల్, తమిళనాడు వెళ్లే రహదారులన్నీ వాహనాలతో కిక్కిరిసిపోయాయి. ప్రధానంగా హైదరాబాద్ — విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ కొనసాగుతోంది. చౌటుప్పల్ మండలంలోని పంతంగి టోల్ ప్లాజా వద్ద వాహనాలు నెమ్మెదిగా కదులుతున్నాయి. ఏపీకి వెళ్లే వాహనాల కోసం ఎక్కువ టోల్‌బూత్‌లు ఏర్పాటు చేశారు. అయినా రద్దీ కొనసాగుతోంది. నిన్న ఏపీకి 60 వేల వాహనాలు వెళ్లాయని టోల్ ప్లాజా సిబ్బంది తెలిపారు. ఈ రోజు మరింత రద్దీ పెరిగే అవకాశం ఉంటుందని అంచనా వేశారు. రద్దీ దృష్టిలో పెట్టుకొని టోల్ ప్లాజా వద్ద వాహనాలకు ఫాస్టాగ్ స్కాన్ వేగంగా చేసేలా టోల్ సిబ్బంది ఏర్పాట్లు చేశారు. ప్రతి టోల్ ప్లాజా వద్ద నాలుగు హ్యాండ్ మిషన్లు, స్టిక్ మిషన్ ఏర్పాటు చేశారు. అలాగే



పంతంగి, కొర్లపహాడ్, చిల్లకల్లు ప్లాజాల వద్ద పెట్రోలింగ్ వాహనం, క్రేన్ అంబులెన్స్ ఏర్పాటు చేశారు. విజయవాడ వెళ్లే ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని పోలీసులు సూచించారు.

## 'ద్రౌపది 2' ట్రైలర్ విడుదల

వివాదాస్పద చిత్రాల దర్శకుడు మోహన్ జి దర్శకత్వంలో తెరకెక్కిన 'ద్రౌపది' సీక్వెల్ 'ద్రౌపది 2' ట్రైలర్ సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. భారీ అంచనాల మధ్య శనివారం రాత్రి విడుదలైన ఈ ట్రైలర్, నెటిజన్ల మధ్య పెద్ద ఎత్తున చర్చకు దారితీసింది. తొలి భాగం సమకాలీన సామాజిక అంశాల చుట్టూ తిరగగా, ఈ సీక్వెల్ 14వ శతాబ్దపు హోయసల సామ్రాజ్య కాలం నాటి పీరియాడిక్ డ్రామాగా తెరకెక్కింది. ట్రైలర్‌లో చూపిన కొన్ని చారిత్రక ఘర్షణలు, డైలాగులు ఇప్పటికే హాట్ టాపిక్‌గా మారాయి. ఈ చిత్రంలో హీరోగా నటించిన రిచర్డ్ రిషి మరోసారి పవర్‌ఫుల్ పాత్రలో మెప్పించబోతున్నారు. కథనాయికగా నటించిన రక్షణ ఇందుచూడన్ తన నటనతో ఆకట్టుకోనుంది. మహ్మద్ బిన్ తుగ్లక్ పాత్రలో చిరాగ్ జానీ కనిపించబోతున్నారు. స్టార్




కంపోజర్ జిబ్రాన్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ట్రైలర్‌కు హైలైట్‌గా నిలిచింది. ఇందులోని 'నెలరాజే', 'తారాసుకి' పాటలు ఇప్పటికే చార్ట్‌బస్టర్‌లుగా నిలిచాయి. ఈ చిత్రం జనవరి 23, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. అయితే సంక్రాంతి సీజన్ దృష్ట్యా, అంతకంటే ముందే సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనే ఆలోచనలో కూడా మేకర్స్ ఉన్నట్లు ఫిల్మ్ నగర్ టాక్.